వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరంలోని నాగరాజుపేటలో వన్ టౌన్ ఎస్ఐ అమర్‌నాథ్ రెడ్డి వాహ నాలు తనిఖీ చేశారు. వాహనాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి వాహనదారుడూ తప్పని సరిగా హెల్మెంట్ ధరిం చాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పేర్కొన్నారు.

వాహన పత్రాలను పరిశీలిస్తున్న ఎస్ఐ

కొండెక్కిన కోడిగుడ్డు

- హోల్‌సేల్‌లో గుడ్డు ధర రూ.8
- చిల్లరగా బహిరంగ మార్కెట్‌లో రూ.10
- పౌల్ట్రీ చరిత్రలోనే ఇదే అత్యధికమంటున్న వ్యాపారులు
- ఉత్పత్తి తగ్గడం వల్లే పెరుగుతున్న రేట్లు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

కోడి గుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. కొద్ది నెలల కిందట బహిరంగ మార్కెట్‌లో రూ.5 నుంచి రూ.6 వరకు పలికిన కోడి గుడ్డు ధర ప్రస్తుతం రూ.10కి చేరింది. హోల్‌సేల్ మార్కెట్‌లోనే ఒక్కో కోడి గుడ్డు రూ.8 పైగా పలుకుతుండడం గమనార్హం. పౌల్ట్రీ రంగ చరిత్రలోనే ఇదే రికార్డు ధరని పౌల్ట్రీ రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. మరోపక్క, సామాన్యులు మాత్రం గుడ్డు ధరలు విని అమ్మో అనాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో 30 కోడిగుడ్లు రూ.160-170 వరకు విక్రయించేవారు. 10 రోజులుగా 30 కోడి గుడ్లను రూ 210-220 వరకు హోల్‌సెల్ మార్కెట్‌లోనే విక్రయిస్తున్నారు. నాటు కోడి గుడ్లు అయితే ఒక్కో గుడ్డును రూ.15 వరకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేకపోవడం వల్లే కోడి గుడ్ల ధరలు పెరిగిపోతున్నాయని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు. గతంలో తెలుగు రాష్ట్రాల్లో కలిపి రోజుకు సుమారు 8 కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవని సమాచారం. అయితే, కోడి గుడ్ల ఉత్పత్తికి అవసరమయ్యే దాణ, మక్కలు, చేపపొట్టు వంటి వాటి ధరలు పెరిగిపోవడంతో చాలా మంది పౌల్ట్రీ రైతులు కోళ్ల ఫారాల నిర్వహణ ఆపేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి తగ్గిపోయిందని తెలుస్తుంది. ఒకప్పుడు రోజూ కనీసం 20 కోట్ల గుడ్లు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉండేవని, ఇప్పుడా పరిస్థితి లేదని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక్కో కోడి గుడ్డు ధర హోల్‌సేల్‌లోనే రూ.8, రిటైల్‌లో రూ.10 పలుకుతోంది. పౌల్ట్రీ చరిత్రలోనే కోడిగుడ్డుకు ఇంత ధర ఎప్పుడూ లేదు. మరో రెండు నెలలు ఇదే ధర ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. దీంతోపాటు చికెన్ ధరలు సైతం పెరుగుతుండడంతో గుడ్లు, మాంసం ప్రియుల జేబులకు చిల్లులు పడుతున్నాయి.



చిల్లరగా రూ.10 తో కొనుగోలు చేశాం..

దుకాణంలో చిల్లరగా ఒకొక్క కోడిగుడ్డును రూ 10తో కొనుగోలు చేశాం. ప్రభుత్వం చర్యలు తీసుకుని ధరలను నియంత్రించాలి. సామాన్యులకు కోడిగుడ్ల ధరలను అందుబాటులో ఉంచాలి.

- కిరణ్ కుమార్, రైతు, సింహాద్రిపురం.

మార్కెట్లో ధరలు పెరిగాయి

పై మార్కెట్లలో ధరలు పెరుగుదల కారణంగా కోడిగుడ్ల ధరలు పెంచాల్సి వచ్చింది. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఉత్పత్తి తగ్గడం వల్ల ధరలు పెరుగుదల అవుతోంది.

- అక్బర్ బాషా, కోడిగుడ్ల వ్యాపారి.

వాటర్ గ్రిడ్ పనులను తక్షణమే పూర్తి చేయాలి

- కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి-కడప

చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి పులివెందుల నియోజకవర్గ గ్రామాలకు తాగునీరందించే వాటర్ గ్రిడ్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పులివెందుల వాటర్ గ్రిడ్ పనుల పురోగతిపై రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ కాంట్రాక్ట్ ప్రాజెక్టు మేనేజర్లతో కలెక్టర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించి ప్రాజెక్టు పనులను కూడా దాదాపు పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకొచ్చామని చెప్పారు. మొదటి వరంలోపే పులివెందుల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా, పెండింగ్‌లో ఉన్న తాగునీటి సరఫరా పనులను తక్షణమే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరమైన వనరులను సమకూర్చుకుని తక్షణమే పూర్తి చేయాలన్నారు. కేంద్ర జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.480 కోట్ల వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా పులివెందుల నియోజకవర్గంలో 109 గ్రామ పంచాయతీలలోని 299 గ్రామాల్లో 5.36 లక్షల జనాభా తోపాటు 7 రకాలైన ప్రభుత్వ విద్యా సంస్థలకు అవసరమైన 135 ఎల్‌పిసిడిల మంచి నీటిని నిరంతరాయంగా నీరు అందించే ఉద్దేశంతో పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో 1 ఇంటెక్ వాల్, 188 ఒహెచ్ఎస్ఆర్ నిర్మాణం, 14 మధ్యంతర సంప్‌లు కలిపి మొత్తం 225 నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటికీ 200లకు పైగా నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు 2 వేల కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేయడం ద్వారా ఇంటింటికి పార్నపల్లె నీటిని కుళాయి కనెక్షన్ ద్వారా తాగునీటిని అందించనున్నామని చెప్పారు. ఈ పనులను డిసెంబర్ నాటికి పూర్తి కావాల్సి ఉండగా ఇంకా కొద్దిమేర పెండింగ్‌లో ఉన్న ఫినిషింగ్ పనుల అసంపూర్తిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల మొదటి వారంలో అసంపూర్తి పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పులివెందుల ఆర్‌డిఒ చిన్నయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఏడుకొండలు, ఇఇ శ్రీనివాసులు, డిఇఇలు కిరణ్ కుమార్‌రెడ్డి, అంజలీ దేవి, ఎంఇఐఎల్ ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ మల్లెల రవికుమార్

ప్రజాశక్తి - కడప

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా డాక్టర్ మల్లెల రవికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరి ంచారు. ఈయన ప్రస్తుతం ఎర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థిగా, ఆధ్యాపకునిగా పనిచేసిన అనుభవంతో, ప్రభుత్వ సహాయ, సహకారాలతో కళాశాల నాక్, ఎన్ఐఆర్ఎఫ్‌లో మంచి ర్యాంకు సాధించడానికి కృషి చేస్తానని చెప్పారు. కళాశాల, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ రమణరావు, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకృష్ణ, ఎన్‌సిసి అధికారి కెప్టెన్ నీలయ్య, నాక్ కో- ఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి. సురేష్ బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విధులు చేపడుతున్న రవికుమార్

'హెల్త్ ప్రో ఆక్యుపంక్చర్ క్లినిక్' ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్ : రవీంద్ర నగర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెల్త్ ప్రో ఆక్యుపంక్చర్ క్లినిక్' సేవలను వినియోగించుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం రిబ్బన్ కట్ చేసి క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్యు పంక్చర్, కప్పింగ్ థెరపీ వంటి ప్రత్యామ్నాయ వైద్య సేవలు కడప ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం క్లినిక్ నిర్వాహకులు రకీబ్ అహ్మద్, డాక్టర్ నజీర్ అహ్మద్‌ను శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

క్లినిక్‌ను ప్రారంభిస్తున్న టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

వైవీయూ ఎల్ఎల్‌బి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి- కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని లా కళాశాలల ఎల్ ఎల్‌బి పరీక్ష ఫలితాలను విశ్వవిద్యాలయ విసి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ తన ఛాంబర్‌లో గురువారం విడుదల చేశారు. ఎల్ఎల్‌బి మూడేళ్ల కోర్సు సంబంధించి 2,4,6 సెమిస్టర్లు, ఐదేళ్ల కోర్సుకు సంబంధించి 2,4,6,8 సెమిస్టర్ల ఫలితాలను వెల్లడించారు. విద్యార్థులు ఫలితాల కోసం వైవీయూ వెబ్సైట్ https:// www.yvuexams.in/results.aspxలో సంప్రదించాలని సూచించారు. అక్టోబర్‌లో నిర్వహించిన ఈ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియలో చురుగ్గా వ్యవహరించిన సిఇ కార్యాలయ పరీక్షల సిబ్బందిని ప్రశంసించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా. పద్మ, విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.వి కృష్ణారావు పాల్గొన్నారు.

ఫలితాలు విడుదల చేస్తున్న విసి

శిల్పారామంలో సందడి

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప శిల్పారామంలో నూతన సంవత్సరం సందర్భంగా శిల్పారామం జనసంద్రముగా మారింది. చిత్తూరు జిల్లాకు చెందిన బైరెడ్డిపల్లి రాజేష్ బృందం, కడప డాన్సర్లతో పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, తో సినీ నృత్యాలతో ప్రేక్షకులు అల్లరింపజేశారు. కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షించారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

'రాజోలి'పై కొనసాగుతున్న పాలకుల నిర్లక్ష్యం

కొత్త ఏడాదిలోనైనా నిధులు మంజూరయ్యేనా?

రాజోలితోనే కెసి స్థిరీకరణ సాధ్యం

ప్రజాశక్తి-చాపాడు

రాజోలి ఆనకట్ట పెంపుపై పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. ఏళ్ళు గడుస్తున్నా నిర్మాణం ముందుకు సాగడం లేదు. కొత్త సంవత్సరంలోనైనా రాజోలి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి తమ అభ్యున్నతి కృషి చేస్తుందని రైతన్నలు ఆశగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలోని లక్షలాది మంది రైతులు గుండెసవ్వడి ప్రవాహమే కెసి కెనాల్. ఈ ప్రాంత రైతుల కుటుంబాలకు బతుకుదెరువు కెసి కెనాల్. రైతుల పాలిట కల్పతరువు. జిల్లాలో లక్ష ఎకరాలకుపైగా సాగునీరు అందిస్తున్న పెద్ద ప్రాజెక్టు రాజోలి ఆనకట్ట. కెసి కాలువ ద్వారా జిల్లాలోని రాజుపాలెం, దువ్వూరు. ప్రొద్దుటూరు, చాపాడు, మైదుకూరు, ఖాజీపేట, చెన్నూరు, కడప మండలాల్లో 92 వేల ఎకరాల్లో సాగు భూమి ఉంది. ప్రస్తుతం వరి, పసుపు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, మినుము, ఇతర పంటలను దేశానికి ఎగుమతి చేసే దిశగా కెసి కెనాల్ ప్రాంత రైతులున్నారు. కెసి కెనాల్‌కు ప్రతి సంవత్సరం నీరు వస్తుందా లేదా అని సందిగ్ధంలో ఉన్నారు. ఈ సందిగ్ధం నుంచి రైతులు బయటపడే సమయం ఆసన్నమైందని 2019 డిసెంబర్ 23న అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ చెప్పారు. పైగా రాజోలి ఆనకట్టను 2.95 టిఎంసిల సామర్థ్యంతో సుమారు రూ. 800 కోట్లకు పైగా నిధులు వెచ్చించి నిర్మించే ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. ఆ తరువాత టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని కాలం వెలిబుచ్చుతూ వస్తున్నారు. రెండేళ్లు పూర్తయినప్పటికీ పురోగతి లేదని రైతులు అప్పట్లోనే పేర్కొన్నారు. ప్రస్తుతం టిడిపి అధికారంలోకి రావడంతో ఈ ఏడాది వేసవిలోనైనా రాజోలి ఆనకట్ట సామర్థ్యం పెంపు పనులు ప్రారంభిస్తారా, లేదా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు. వర్షంపు నీరు నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో కుందూ వరద నీరు పెన్నా గుండా సోమశిల ప్రాజెక్టులోకి ప్రతి ఏడాది లక్షల క్యూసెక్కుల నీరు తరలి వెళ్తుంది. అధికారుల నివేదిక ప్రకారం ప్రతి ఏడాదీ 50 నుంచి 70 టిఎంసిల నీరు సోమశిలకు చేరుతుంది. రాజోలు ఆనకట్ట పెంపుదల చేసే ఆ నీటిని నిల్వ ఉంచి కెసి కెనాల్‌కు మళ్లించడం ద్వారా రైతులు పంటలు పండించుకునే అవకాశం ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి వచ్చే నీరు ఆలస్యమైనప్పటికీ సకాలంలో పంటలకు సాగునీరే ఇచ్చే అవకాశం ఏర్పడుతుంది. వామపక్షాలు, రైతు సంఘాల నాయకులు అభ్యర్థన మేరకు 2008లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి రాజోలి ఆనకట్ట పునరుద్ధరణకు ఉత్తర్వులు విడుదల చేసి భూమి పూజ చేశారు. ఆతరువాత జరిగిన పరిణామాలతో 11 ఏళ్ల పాటు రాజోలి ఆనకట్ట గురించి ఏ ముఖ్యమంత్రి కూడా పట్టించుకోలేదు. 2019లో అధికారంలోకి రాగానే రాజోలి ఆనకట్ట ఎత్తు పెంపుదల చేస్తామని వై.ఎస్.జగన్ పాదయాత్రలో జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కాగానే 2019, డిసెంబర్ 23న రాజోలి ఆనకట్ట సమీపంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమిపూజ చేశారు. వై.ఎస్. హయాంలో రూ. 407 కోట్లుగా ఉన్న నిర్మాణ అంచనా చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 690 కోట్లకు పెంచి ప్రతిపాదనలు పంపారు. అదే 2019లో రూ. 1357 కోట్లకు నిర్మాణ వ్యయం చేరుకుంది. ప్రస్తుతం నిర్మాణం మరింత పెరిగిందనే చెప్పాలి. 7,390 ఎకరాల భూ సేకరణ చేపట్టాలి. రైతులకు ఎకరాకు రూ. 12 లక్షలు చెల్లించేందుకు చర్యలు చేపట్టారు. శ్రీశైలంలో నీటి మట్టం 854 అడుగులకు చేరినా కెసి కాలువకు నీరు చేరే పరిస్థితి లేదు. నీరు విడుదల అయినప్పటికీ అవి ఎప్పటి వరకు వస్తాయనేది అధికారులకే తెలియని పరిస్థితి. ఒక వేళ విడుదల చేసినా సెప్టెంబర్, జనవరి మధ్యలో చేస్తారు. అలాకాకుండా ఆగస్టు నుంచి ఏప్రిల్ చివరి వరకు విడుదల చేస్తే రెండు దఫాలుగా పంటలు సాగు చేసుకునే అవకాశముంది. వరద నీరు వృథా కాకుండా ఉంటుంది. జిల్లాలో కెసి కాలువ కింద 92 వేల ఎకరాల్లో ఖరీఫ్ రబీలలో రెండు సార్లు పంటలు పండించుకునే రైతులు సస్యశ్యామలంగా ఉండాలంటే రాజోలి ఆనకట్ట ఎత్తు పెంపు వీలైనంత త్వరగా నిర్మించాలి ఉంది. లేని పక్షంలో కెసి కాలువకు సకాలంలో నీరు రావడం ప్రశ్నార్థకంగానే మారే అవకాశం లేకపోలేదు. గతంలో కెసి కాలువకు నీటి విడుదల కోసం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, నాయకులు ధర్నాలు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా ఆనకట్ట ఎత్తు పెంపునకు చర్యలు తీసుకుంటే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

కె.సి. కెనాల్

కెసి నీటి విడుదలపై స్పష్టత లేదు..

ప్రతి సంవత్సరమూ కెసి కెనాల్ నీటిని ఎప్పుడు విడుదల చేస్తారు. తిరిగి ఎప్పుడు నిలుపుదల చేస్తారో స్పష్టమైన హామీ రాలేదు. ఆనకట్టను ఎత్తు పెంపుదల చేస్తే సకాలంలో నీటిని విడుదల చేసి ఏప్రిల్ వరకు నీటిని ఇచ్చే అవకాశం ఉంటుంది. దీంతో రెండు పంటలు సాగు చేసుకోవచ్చు. ప్రతి సంవత్సరమూ ఆగస్టులో నీరు విడుదల కోసం ఎదుర చూపులు తప్పడం లేదు. రాజోలి ఆనకట్ట అందుబాటులో లేకపోవడంతో ప్రస్తుతం రెండు కారు సాగు చేసుకునే అవకాశాన్ని కల్పించలేకపోతున్నారు.

- నారాయణరెడ్డి, రైతు, సిద్దారెడ్డిపల్లి, చాపాడు (మం).

రాజోలి ఆనకట్ట ఎత్తు పెంపు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

రాజోలి ఆనకట్ట ఎత్తు పెంపుదల చేస్తామని పాదయాత్రలో మైదుకూరులో నారా లోకేష్ ప్రకటించారు. గత ఏడాది మైదుకూరు పర్యటనకు వచ్చిన సందర్భంగా చంద్రబాబునాయుడు కూడా రాజోలి ఆనకట్టపై ప్రకటన చేశారు. ఆ తరువాత ఎలాంటి ముందడుగు వేయలేదు. గత ప్రభుత్వంలో కూడా భూమిపూజ చేపట్టి నిర్మాణం చేపట్టలేదు. ఇప్పటికైనా కాలయాపన చేపట్టకుండా తర్వగా నిర్మాణ పనులు చేపట్టాలి. కెసి కాలువకు నీరు ఎప్పుడు విడుదల చేస్తారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పాలకుల నిర్లక్ష్యం వల్లే ఇప్పటికీ ఈదుస్థితి కొనసాగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలి. లేని పక్షంలో రైతుల మద్దతుతో ఆందోళన చేపడుతాం.

- శివకుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు.

డ్రగ్స్, గంజాయికి పిల్లలను దూరంగా ఉంచుదాం : జెవివి

ప్రజాశక్తి-కడప అర్బన్

డ్రగ్స్, గంజాయికి యువత, పిల్లలు దూరంగా ఉండాలని జెవివి నాయకులు పేర్కొన్నారు. గురువారం జెవివి ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాలను కడప జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి నాయకులు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా భవిష్యత్‌ను బంగారు బాట వేసుకోవాలన్నారు. చిన్నవయసులోనే డ్రగ్స్‌కు అవాటు పడితే భవిష్యత్తు ఉండదని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచి నడవడిక, క్రమశిక్షణతో విద్యార్థులు మెలగాలని చెప్పారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కమిటీ సభ్యులు సి.వి. రమణ, కడప కన్వీనర్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు, ఉపాధ్యాయులు

30 శాతం ఐఆర్ ప్రకటించాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి- కడప అర్బన్

కూటమి ప్రభుత్వం నూతన సంవత్సర, సంక్రాంతి కానుకగా మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 12వ పిఆర్‌సి, 30శాతం ఐఆర్ ఇస్తావని ప్రకటించిన హామీ అమలు చేయాలని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్ రెడ్డి డిమాండ్ చేశారు. హామీ ఇచ్చి 20 నెలలు దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను పట్టించుకోవడంలేదని విమర్శించారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరారు. గురువారం సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎక్కడ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని న్యాయబద్ధంగా రావాల్సిన వాటిని మాత్రమే అడుగుతున్నామని పేర్కొన్నారు. ఈనెల 8న జరిగే క్యాబినెట్ మీటింగ్‌లో 12వ పిఆర్‌సి కమిషన్ నియమించి, 30శాతం ఐఆర్ ప్రకటించాలని మాజీ ఎమ్మెల్సీ పోచం రెడ్డి సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఇలియాస్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపల సిపిఎస్ విధానాన్ని సమీక్షించి దాని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని తీసుకుని వస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం 19 నెలలు గడిచాయని తెలిపారు. తర్వాత అయినా సిపిఎస్‌పై సమీక్ష చేయకుండా కాలయాపన చేస్తుందని, ఇప్పటికైనా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు పి.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సకాలంలో జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. విరమణ చెందిన ఉద్యోగులకు గ్రాట్యుటీ, సరెండర్ లీవ్ 19 నెలల కాలంగా చెల్లించకపోవడం దురదృష్టమని, వెంటనే చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో దిలీప్ కుమార్, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రచురించిన 2026 కేలండర్, డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, ప్రజాశక్తి సిబ్బంది

మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న రైతులు, సిబ్బంది

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మైదుకూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఎపి రవీంద్ర తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మార్కెట్ యార్డ్‌లో సంబరాలు నిర్వహించారు. రైతులు మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌ను పూలమాల, శాలువాతో సత్కరించారు. కేక్ కట్ చేసి రైతులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో రైతులకు మంచి జరగాలని రవీంద్ర ఆకాంక్షించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారు. వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు మంజూరైనట్లు గురువారం తహశీల్దార్ అలీఖాన్ తెలిపారు. వీటిని శుక్రవారం నుంచి ఈనెల 9వరకు రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రెవెన్యూ అధికారులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. సంబంధిత రైతులు తమ పాస్ పుస్తకాలను తీసుకోవాలని తహశీల్దార్ కోరారు.

బ్రాహ్మణ కార్పొరేషన్‌ను దేవాదాయ శాఖలో చేర్చాలి

ప్రజాశక్తి - వేంపల్లె

బ్రాహ్మణ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ప్రస్తుతం ఉన్న బిసి కార్పొరేషన్ నుంచి దేవాదాయ శాఖ పరిధిలోకి చేర్చాలని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పివిఎస్‌వి ప్రసాదరావు ఒక ప్రకటనలో కోరారు. 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసినపుడు దేవాదాయ శాఖ పరిధిలో ఉండేదన్నారు. 2019వరకు కార్పొరేషన్ పథకాలు ఇబ్బంది లేకుండా అందాయన్నారు. లక్ష మందికి పైగా బ్రాహ్మణులు లబ్ధి పొందారని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం మారినప్పుడు దేవాదాయ శాఖ నుంచి బిసి కార్పొరేషన్‌లో కలిపారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన చంద్రబాబు నేడు మళ్లీ ముఖ్యమంత్రిగా ఉన్నందున తిరిగి దేవాదాయ శాఖ పరిధిలోకి తెచ్చే ప్రయత్నించాలని సూచించారు. బిసి కార్పొరేషన్ నుంచి బయటకు తీసుకొని రాకపోతే బ్రాహ్మణులకు ఎలాంటి మేలు జరగదని వివరించారు. కార్పొరేషన్ పాలకమండలి ఏర్పడి 3ఏళ్లు అవుతున్నా ఇంతవరకు ఒక్క పథకం అమలు కాలేదని గుర్తు చేశారు. కనీసం గరుడ పథకం ప్రారంభించాలని కోరారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బ్రాహ్మణ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని పాలక మండలి సభ్యులు కార్పొరేషన్ పని తీరును మెరుగు పరచాల్సిన బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు.

బేసిన్లు పంపిణీ చేస్తున్న మధుసూదనరెడ్డి

స్టీల్ బేసిన్లు అందజేత

ప్రజాశక్తి - ముద్దనూరు

2026 నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారుడు కటికరెడ్డి గుణవంతరెడ్డి ముద్దనూరులోని 3,200 కుటుంబాలకు స్టీల్ బేసిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రతి ఏటా ఇంటింటికీ బహుమతులు అందజేస్తున్నట్లు చెప్పారు. పలువురు ప్రముఖులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు లక్ష్మి కాంతమ్మ, వెంకటసుబ్బయ్య, నాయకులు సాగర్, సుబ్బరాయుడు, రాజా, గపూర్, నాగరాజు, లక్ష్మి నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్ భౌతికాయం వద్ద నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

సర్పంచ్ రామాంజనమ్మకు ఘన నివాళులు

ప్రజాశక్తి - వేముల

వేముల సర్పంచ్ సాకే రామాంజనమ్మ మృతికి గురువారం పలువురు నేతలు ఘన నివాళులర్పించారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఆమె చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన విషయం విదితమే. వైసిపి మండల అధ్యక్షుడు నాగేళ్ల సాంబశివరెడ్డి, జడ్పిటిసి కోకటం వెంకట బయపురెడ్డి, మాజీ పీబీసి డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి, రామలింగారెడ్డి తల్లి లింగాల పార్వతమ్మ రామాంజనమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సర్పంచ్ భర్త నాగప్ప, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కష్ట సమయంలో ఎప్పుడూ పార్టీ కుటుంబ సభ్యులు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సత్య ప్రభావతమ్మ, చల్లా వెంకట నారాయణ, నాగేళ్ల విశ్వేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, వైసిపి కార్యకర్తలు, సన్నిహితులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎస్‌పి దంపతులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని దేవళంవీధిలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి తన సతీమణితో కలసి దర్శించుకున్నారు. మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లా బుధవారం ఏర్పాటు కావడం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం విధి నిర్వహణలో భాగంగా మదనపల్లెకు వచ్చిన ఎస్‌పి మొదట స్థానిక దేవలంవీధిలో ఉన్న శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎస్‌పి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఎస్‌పి కలెక్టర్ నిషాంత్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి- మదనపల్లె : వెల్ విషర్స్, ఫ్రెండ్స్ టు సపోర్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గిరీష్ ఆధ్వర్యంలో మదనపల్లె ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరం నిర్వ హించారు. ఈ శిబిరంలో మొత్తం 65 మంది రక్తదానం చేసి మానవతా సేవకు అద్భుతమైన సేవకు నిదర్శనంగా నిలిచారు. సభ్యులు తమ మిత్రులను స్వయంగా ప్రోత్సహించడంతో యువత పెద్ద సంఖ్యలో ముందుకొచ్చారు. విజయ్ భాస్కర్, హేమంత్, భాను ప్రకాష్, రామకృష్ణ, హరిబాబు, అస్రర్ తమ మిత్రులను రక్తదానానికి ప్రేరేపించడం అభినందనీయమన్నారు. శంకర్ ప్రసాద్, శాంతన్‌కుమార్ సహకారంతో రక్తదాతలకు తిరుపతి లడ్డూను అందించారు. పభుత్వ బ్లడ్ బ్యాంకు సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదిగా నిర్వాహకులు పేర్కొన్నారు.

దారులు ఇలా.. రాకపోకలు సాగించేదెలా..!

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని ములపాక గ్రామం నుంచి చెముళ్లపల్లెకు వెళ్లే దారి అధ్వానంగా మారింది. ఈ మార్గంలో ప్రజలు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు రెండు కిలోమీటర్ల మేర చాలా అధ్వానంగా ఉందని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నూతనంగా రోడ్డు ఏర్పాటు కోసం ఉన్న రోడ్డును తవ్వారని, రాకపోకలు సాగించాలంటే కష్టతరంగా ఉందని వాపోతున్నారు. రహదారి నిర్మాణ పనులు త్వరగా చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పొలాల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం స్కూట ర్లు కూడా ప్రయాణించలేని పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

అధ్వానంగా ఉన్న మూలపాక-చెముళ్లపల్లె దారి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్ చేస్తున్న తహశీల్దార్ రమాకుమారి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది తమ ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచులను, ఎంపిటిసిలను సచివాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు అందజేశారు. రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు తహశీల్దార్ రమాకుమారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలో తహశీల్దార్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ప్రజలు అల్లాడుపల్లె వీరభద్రస్వామి, విశ్వనాథపురం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డిటి కృష్ణారెడ్డి, ఆర్ఐ శివశంకర్ రెడ్డి, ఏఓ రామానుజం, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ ఓలు పాల్గొన్నారు.

సాయినాథపురం యూత్ ఆధ్వర్యంలో..

మైదుకూరు కడప రోడ్డు సాయినాథపురంలో యూత్ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు మూలె భరత్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యూత్ భరత్‌కుమార్‌రెడ్డిని పూలమాలతో, శాలువాతో సన్మానించారు. అనంతరం భరత్‌రెడ్డిచే నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో పవన్, నవీన్, సుబ్రమణ్యం, బ్రహ్మయ్య, భద్ర, జగన్, బాలు, సుబ్బారెడ్డి, అశోక్, సాయి, శ్రీనివాసులురెడ్డి, నిఖిల్, తరుణ్ పాల్గొన్నారు.

తులసిరెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న టిడిపి, కాంగ్రెస్ నాయకులు

వేంపల్లె : 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గురువారం ఆయా రాజకీయ పార్టీల నాయకుల ఇళ్ల వద్ద జనాలు కిటకిటలాడారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డికి టిడిపి నేతలు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి ఇంటి వద్ద వైసిపి నేతలు పూలమాలలు, శాలువాతో శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్‌కి టిడిపి నేతలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డికి, టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్వీ జయరామిరెడ్డికి ఆయా పార్టీల నాయకులు, అధికారులు, పాఠశాలల కరెస్పాండెంట్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ఎద్దుల కొండపై గురువారం అన్నదానం చేశారు. ప్రతి ఏడాది జనవరి 1న చేపట్టే విధంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజలు భారీ సంఖ్యలో శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉప సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రాచినేని వేణు ఆధ్వ ర్యంలో అన్నదానం చేశారు. కాలి నడకన వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సిఐ నర్సింహులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ పివి రమణ ఏర్పాట్లు చేశారు.

ఎద్దుల కొండపై అన్నదానం

పులివెందుల టౌన్ : నూతన సంవత్సర వేడుకలు పులివెందుల పట్టణంలో వైభవంగా చేశారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాసంలో, టిడిపి కార్యాలయంలో జడ్పిటిసి లతారెడ్డికి వివిధ శాఖల అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి కార్యాలయంలో వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో, డీఎస్పీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పోలీస్ అధికారులు, సిబ్బంది డీఎస్పీ మురళినాయక్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

గండిలో ప్రజలతో నిండిన బారీకేడ్లు

చక్రాయపేట : 2026 నూతన సంవత్సరం పురస్కరించుకుని గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి గండి క్షేత్రం ప్రజలతో పోటెత్తింది. ఆంజనేయ స్వామి మూలవిరాట్‌కు తెల్లవారుజామున 4 గంటల నుంచి పలు రకాల పండ్లు, పాలు, పెరుగులతో ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజస్వామి అభిషేకం చేశారు. దేవస్థానం ఎసి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బారీకేడ్లు, అన్నదానం ఏర్పాటు చేశారు.

ముద్దనూరు : నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక ఎల్ఎమ్ కాంపౌండ్‌లోని సిఎస్ఐ చర్చి లో రెవరెండ్ డ్యాని యెల్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. క్రికెట్, బాల్ బ్యాట్మింటన్, కబడ్డీ, రన్నింగ్, మ్యూజికల్ ఛైర్స్, జాయింట్ రన్నింగ్, లాంగ్ జంప్, ఇన్ ఔట్, బైబిల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు, యువత ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి డ్యానియెల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏసుదాస్, యాకోబు, సువార్త, చంద్ర, కిరణ్ సంఘస్తులు, ఎల్ఎమ్‌సి యూత్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సిఐ నగేష్ బాబు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిన్నారులకు కేక్ తినిపిస్తున్న రెవరెండ్ డ్యానియెల్

ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్ట బస్టాండ్‌లో టిడిపి కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలోజడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, బొబ్బిలి, శివారెడ్డి, రమణ ఎంపిటిసి వెంకటేష్, శ్రీనివాసులు, చంద్రమౌళి, చంద్రశేఖర్, బి.వి. రమణ, ఆంజనేయులురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చౌడయ్య, మాజీ సర్పంచ్ బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో చమర్తి జగన్‌మోహన్‌రాజు

నూతన సంవత్సరం పురస్కరించుకొని ఒంటిమిట్ట కోదండ రామాలయానికి భక్తులు పోటెత్తినారు కడవ, అన్నమయ్య జిల్లాల నుంచి భారీ సంఖ్యలో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రామాలయం దగ్గర ఉచిత భోజనం, టిటిడి అధికారులు ఏర్పాటు చేశారు.

కడప : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గురు వారం ఉదయం కడప జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిని పలువురు అధికారులు, ప్రజాప్రతి నిధులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కడప అర్బన్ : 2026వ సం వత్సరం ప్రతి ఒక్కరి జీవి తంలో లక్ష్యాల సాధన సంవ త్సరంగా మిగలాలని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకాంక్షించారు. విశ్వవిద్యా లయంలో 2026వ సంవత్సర వేడుకలు నిర్వహించారు. విసి ఛాంబర్‌కు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ, పి జి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అకడమిక్ కన్సల్టెంట్లు, బోధ నేతర సిబ్బంది, స్కాలర్లు, విద్యార్థులు విసిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయం ఆత్మీయంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని ఆదర్శంగా నిలిచింది. విశ్వవిద్యాలయ లలిత కళల శాఖ విద్యార్థులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పరిపాలన భవనం ద్వారం వద్ద వేసిన చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. **నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సలావుద్దీన్..** 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ జిల్లా ప్రముఖులను కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పి సచికేత్ విశ్వనాథ్, డిఎస్‌పి ఎ.వేంకటేశ్వరులు, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, రిమ్స్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణా?రెడ్డి, చిన్న చౌక్ సిఐ ఓబులేసు, క్రైమ్ సీఐ నారాయణ, తాలూకా సిఐ రెడ్డప్ప ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, దస్తగిరి రెడ్డి, నగర కమిటీ నాయకులు చంద్రారెడ్డి, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, గోవిందు, నరసింహ, సి.పి.రమణ, వరలక్ష్మి పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయంలో..

ఎస్‌పిని సన్మానిస్తున్న సలావుద్దీన్

కలసపాడు : మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బొజ్జ రోషన్న నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అప్పర్ సగిలేరు ప్రా జెక్టు ఛైర్మన్ పట్టాభిరెడ్డి, కలసపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బుస్క శ్రవణ్ కుమార్ రెడ్డి, తెల్లవాడు రోషిరెడ్డి, సుధాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

కాశినాయన : పోరుమామిళ్ల పట్టణంలోని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలు,నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఆయన అభిమానులతో పార్టీ కార్యకర్తలతో విజయమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశినాయన : పోరుమామిళ్లలో కేక్ కట్ చేస్తున్న బసిరెడ్డి రవీంద్రారెడ్డి

యువత క్రీడల్లోనూ రాణిస్తూ పేరు తేవాలి

ప్రజాశక్తి-రాజంపేట

యువత క్రీడారంగంలోనూ రాణించి దేశానికి, మన ప్రాంతానికి వన్నె తీసు కురావాలని జనసేన పార్టీ పార్లమెంటు ఇన్‌ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామంలో వేగి శరత్‌బాబునాయుడు, శివహరినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వికెపి క్రికెట్ టోర్నమెంటును ఆయన గురువారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు, యువకులు, జనసేన శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికి, బాణాసంచా పేల్చి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి అభినం దనలు తెలిపారు. క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, ప్రాంతాల మధ్య సత్సంబంధాలను నెలకొల్పుతాయని, యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, జనసేన నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చిట్వేలి : మైలపల్లి పంచాయతీ ఎం.రాచపల్లికు చెందిన గడ్డం తిరుపాల్‌రాజు, సరస్వతి కుమారుడు దినేష్ పుట్టుకతోనే తలిసేమియా వ్యాధితో బాధ పడుతున్నాడు. 13 ఏళ్ల వయసు వచ్చిన తర్వాత వైద్యం చేయవచ్చని వైద్యులు సూచిం చడంతో ఇన్ని రోజులు వేచి చూసినట్లు బాలుడి తల్లి దండ్రులు తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలమైన తాము రూ.40లక్షలు పెట్టి వైద్యం చేయించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు ముందుకు వచ్చిన తమ బిడ్డను బ్రతికించాలని వేడుకుంటున్నారు.



ఎంపిపిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

ఎంపిపిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు

ప్రజాశక్తి - చాపాడు

తీవ్ర జ్వరంతో బాధపడుతున్న చాపాడు ఎంపిపి తెలిదేల లక్ష్మయ్య యాదవ్‌ను గురువారం మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ప్రభావతమ్మ దంపతులు పరామర్శించారు. పది రోజులుగా బెంగళూరులో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన తన నివాసంలో ఉన్న విషయం తెలుసుకున్న రఘురామిరెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుమారుడు అశోక్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

సమాజంలోని పేదలను, వారి అవసరాలను గుర్తించి ఆదుకోవాలని దాతలు కోరారు. ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం యాచకులు, సాధువులు, వృద్ధులకు దుస్తులు దానం చేశారు. బాసిరెడ్డి దుర్గాప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు బాసిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బాసిరెడ్డి లక్ష్మీదేవి కుటుంబసభ్యులతో కలిపి దుస్తులు దానం చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ సమాజం నుంచి పేదరికం పోవాలంటే సమాజంలోని సంపన్నులు తమకున్న దాంట్లోనే కొంత మొత్తం పేదలకు విని యోగించాలన్నారు. కార్యక్రమంలో బాసిరెడ్డి కుటుంబ సభ్యులు నారాయణరెడ్డి, రాజు, లాయర్ సుమంత్, సునీల్ పాల్గొన్నారు.

దుస్తులు ఇస్తున్న దాత

ఆర్.శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న ఉపసర్పంచ్ ముత్తూరు రమణ

ఎమ్మెల్యే మాధవి దంపతులకు సన్మానం

ప్రజాశక్తి - ఖాజీపేట

కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి దంపతులను గురువారం నగరంలో వారి నివాసంలో ఖాజీపేట నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించారు. కార్యక్రమంలో పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ పాల్గొన్నారు.

టిడిపిలో చేరినవారితో పార్థసారథిరెడ్డి, నాయకులు

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వేముల

మండలంలోని బెస్తవారిపల్లి గ్రామ పంచాయతీ వైసిపికి చెందిన పలువురు అదే గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం బెస్తవారిపల్లి వైసిపి కార్యకర్తలు వల్లెపు శ్రీనివాసులు, వల్లెపు వెంకటరమణ, పందిపోటు వెంకటేష్, గోగుల ప్రసాద్, గోగుల పద్మావతి, రాగిరి గీత, రాగిరి నాగేంద్ర, వల్లూరు వీరాంజి, వల్లూరు మహేశ్వరి చేరారు. వీరికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లత, వేంపల్లి మండల పరిశీలికుడు అజ్జుగుట్ట రఘునాథరెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పేర్ల పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం మొదటిరోజే పార్టీలోకి చేరికలు రావడం శుభ పరిణామమన్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పులివెందుల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం మొదటి నినాదమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంవత్సరకాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరామన్నారు.

జిల్లా కేంద్రం మార్పునకు నిరసనగా నేడు ర్యాలీ

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి జిల్లా కేంద్రాన్ని మదనపల్లికి తరలించడాన్ని వ్యతిరేకిస్తూ రాయచోటి ముస్లిం మైనార్టీ నాయకులు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాయచోటి జామియా మస్జిద్ గవర్నమెంట్ సర్కాజీ షర్పుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం ఠాణా సర్కిల్ నుంచి రాయచోటి తాహశీల్దార్ కార్యాలయం వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించను న్నట్లు తెలిపారు. కుల, మత, పార్టీలకు అతీతంగా రాయచోటి ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి లేదా రాయచోటిని కడప జిల్లాలో కలపాలన్న రెండు డిమాండ్లలో ఏదో ఒకటిని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రెండు డిమాండ్లలో ఏదో ఒకదానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని, ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టియు పట్టణ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా తమ్మిశెట్టి మల్లికార్జున

ప్రజాశక్తి-బి.కొత్తకోట

తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్‌టియు జిల్లా అధ్య క్షులు కె.వేణుగోపాల్ సూచనల మేరకు గురు వారం బి.కొత్తకోట పట్టణ వైఎస్ఆర్‌టియు నూతన కమిటీని ప్రకటి ంచారు. అధ్యక్షులుగా తమ్మిశెట్టి మల్లికార్జున,ఉపాధ్యక్షులుగా బావాజన్, ప్రధాన కార్యదర్శిగా కాలవపల్లి జయచంద్ర,కార్యదర్శిగా తిరుమల కరుణాకర్ రెడ్డి, సెక్రటరీలుగా మో హన, సురేంద్రలను ఎంపిక చేశారు. ఈ కార్యక్ర మానికి మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు సి.ఆర్.చిన్నికృష్ణ, గుమ్మడికాయల చాంద్ భాష హాజరయ్యారు.

ఉచితం

గగ్గుటూరు పిచ్చయ నేత్ర వైద్యశాల ఎర్రముక్కపల్లె, కడప నందు ప్రతి శనివారం ఉచితంగా చూడబడును. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి సి.యస్.ఆర్. ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్ చేయబడును.

డా॥ ప్రదీప్ కుమార్, M.B.B.S., D.O.,
డా॥ హిమబిందు MS.Ophthalmology
సెల్: 9912310505.